RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 61 | పేజీలు : 4 | బుధవారం 2 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్

రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసుల ఎత్తివేతకు సీఎం విజయ్ ఆదేశం

గత డీఎంకే ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులు

సిప్‌కాట్, పరందూర్ ఎయిర్‌పోర్ట్ నిరసనకారులకు ఊరట



### ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు

## బీజేపీ కీలక బాధ్యతలు

- మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమాలు
- సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా సత్యకుమార్ యాదవ్ నియామకం
- క్షేత్రస్థాయి పర్యవేక్షణ బాధ్యతలను చూడనున్న సత్యకుమార్

**అమరావతి**

ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బీజేపీ అధిష్ఠానం కీలకమైన ప్రాధాన్యాన్ని అప్పగించింది. ప్రధానమంత్రి మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా ఆయనను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ, ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో విస్తృత ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి సహా - మిగతా3లో

### ఉత్తరాంధ్రను ముద్దాడిన

# గోదారమ్మ

- జలహారతి పట్టిన సీఎం చంద్రబాబు
- పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు చేరిన గోదావరి జలాలు
- పాయకరావుపేట వద్ద నీటికి సాష్టాంగ నమస్కారం చేసిన సీఎం చంద్రబాబు
- తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5 లక్షల మందికి తాగునీరు
- పలు నదులు, కొండలను దాటుతూ నిర్మించిన కాలువ ఒక ఇంజనీరింగ్ అద్భుతం
- భవిష్యత్తులో 8 లక్షల ఎకరాలకు నీరందించడమే లక్ష్యమని వెల్లడి



**అమరావతి**

ఉత్తరాంధ్ర దశాబ్దాల కల సాకారమైంది. పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్ర నేలను తాకాయి. ఈ చారిత్రక ఘట్టానికి అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వేదికైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి జలాలకు జలహారతి ఇచ్చి, పవిత్ర జలాలను శిరస్సున చల్లుకున్నారు. అనంతరం నేలపై సాష్టాంగ ప్రమాణం ఆచరించి, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన క్షణాన తన కృతజ్ఞతను చాటుకున్నారు. ఓ దశలో కాలువ నుంచి నీరు ప్రవహిస్తుంటే, చంద్రబాబు మెడలోని పచ్చ కండువా తీసి గాల్లో గిరగిరా తిప్పి తన ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబును చూసి మిగతా నేతలు, రైతులు కూడా తమ కండువాలను గాల్లో ఊపుతూ హర్షం వెలిబుచ్చారు. అంతకుముందు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రెగ్యులేటర్ బటన్ నొక్కి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంలోకి గోదావరి నీటిని విడుదల చేశారు. పాయకరావుపేట వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, నారాయణ, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ సీఎం రమేశ్ - మిగతా3లో

## నాపై కాదు.. ముందు రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

ఢిల్లీలో కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు!

ఢిల్లీలో పార్టీ అధిష్ఠానాన్ని కలిసిన కొండా సురేఖ

పార్టీలో బీసీ నేతలను టార్గెట్ చేస్తున్నారని విమర్శ

అధిష్ఠానం తనను రాజీనామా చేయాలని కోరలేదని వెల్లడి



## "కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించబోను"

రాజ్‌గోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్‌ను కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారన్న రాజ్‌గోపాల్ రెడ్డి

నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరగదని వ్యాఖ్య

వైఎస్సార్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడి

'సీఎం.. సీఎం' అంటూ కార్యకర్తల నినాదాలపై కీలక వ్యాఖ్యలు

'ఆ సమయం వస్తే బ్రహ్మదేవుడు కూడా ఆపలేడు' అని వ్యాఖ్య



### గ్లోబల్ సమ్మిట్-2026 సమ్మిట్‌కు

# ఆహ్వానం

ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..

రాజ్‌నాథ్‌సింగ్, రామ్మోహన్‌నాయుడితో భేటీ

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026 సమ్మిట్ కు రాజ్‌నాథ్ ను ఆహ్వానించిన రేవంత్

డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని విన్నపం

రాష్ట్రంలో విమానాశ్రయాల విస్తరణపై రామ్మోహన్‌తో చర్చించిన సీఎం



**హైదరాబాద్**

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో వరుసగా భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026'కు రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్య అతిథిగా సీఎం ఆహ్వానించారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌లో భాగమైన డిఫెన్స్ ఎక్స్‌పోలో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర వద్ద ప్రతిపాదించిన డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని కోరారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం పునరుద్ధరణ అంశాన్ని రాజ్‌నాథ్ దృష్టికి తీసుకెళుతూ.. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 750 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని, అవసరమైతే మరో 750 - మిగతా3లో



## రామమందిర ట్రస్టులో కీలక మార్పులు

- ముగ్గురు కొత్త సభ్యుల నియామకం
- అయోధ్య రామమందిర ట్రస్టులోకి కొత్త సభ్యులు
- విరాళాల అవకతవకల ఆరోపణల నేపథ్యంలో పరిపాలన పునర్వ్యవస్థీకరణ
- చివరి దశకు చేరుకున్న ట్రస్ట్ తొలి సీఈఓ నియామకం ప్రక్రియ
- ఆలయ నిర్వహణ, ఆర్థిక వ్యవహారాల కోసం సీఈఓ పోస్టు ఏర్పాటు
- అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టులో కీలక మార్పు

### కేటీఆర్ హద్దు మీరి మాట్లాడితే

## ప్రజలు క్షమించరు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ముఖ్యమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం
- ప్రజల అవసరాలకు అనుగుణంగా తమ పాలన కొనసాగుతోంది
- "రైతే రాజుగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది
- వరి వేస్తే ఉరేనని ఆనాటి దొర అన్నారు. మా ప్రభుత్వం రాగానే ఆ పంటకు బోనస్ ఇస్తున్నాం.




**హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలు తీర్చేందుకు కృషి చేశామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. ప్రజల అవసరాలకు అనుగుణంగా తమ పాలన కొనసాగుతోందని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియా సమావేశం - మిగతా3లో

బుధవారం 2 సెప్టెంబర్ 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## రూ.5 కే 20 లీటర్ల మినరల్ వాటర్..!!

చిన్నపరెడ్డిపల్లి గ్రామంలో నూతన ఆర్వో ప్లాంట్ ప్రారంభం.

ప్రారంభించిన... టిడిపి సీనియర్ నేత వెంకటేశ్వరరావు.




# పవన్ ఆ పేరే ఓ ప్రభంజనం..!!

ధర్మవరం వీధుల్లో పవన్ సైనికులు.... బుల్లెట్ బండెక్కిన చిలకం.

గుండెలు నిండా అభిమానంతో....పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని ఆశీర్వదించండి.

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరంలో సంబరాలు.



ధర్మవరం సెప్టెంబర్ 2 సీమ వార్త సాయంత్రం.



జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ధర్మవరం పట్టణంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలీలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం చిలకం మధుసూదన రెడ్డి మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం పరితపిస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ కి ప్రతి ఒక్కరూ అండగా నిలిచి ఆయనను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.పవన్ కళ్యాణ్ కి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరిన్ని - మిగతా3లో









## బోర్డుపై స్టాక్ వివరాలు స్పష్టంగా ఉండాలి..!!



......చెన్నేకొత్తపల్లి రేషన్ దుకాణం,గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ పాల్గొన్న....జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

చెన్నేకొత్తపల్లి,సెప్టెంబర్ 02: సీమ వార్త సాయంత్రం.

శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక రేషన్ దుకాణం (నం. 1236039) తో పాటు ఎం ఎల్ ఎస్ రైస్ గోడౌన్‌ను ఆయన ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.రేషన్ దుకాణంలో అందుబాటులో ఉన్న బియ్యం నిల్వలు, ఈ పీవోస్ యంత్రాల ద్వారా పంపిణీ జరుగుతున్న తీరు మరియు పంపిణీ రిజిస్టర్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అర్హులైన లబ్ధిదారులందరికీ సరుకులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ వివరాలు, సరుకుల ధరల పట్టిక, - మిగతా3లో

## తాళం వేసిన ఇల్లే... ఈ దొంగలకు టార్గెట్..!!

....వరుస ఇళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న....అంతర్‌జిల్లా నిందితుడి అరెస్ట్

....రూ.84, లక్షల విలువైన 47 తులాల బంగారం, ఒక కిలో వెండి స్వాధీనం

....మీడియా సమావేశంలో వివరాల వెల్లడించిన జిల్లా ఎస్పీ



పుట్టపర్తి సెప్టెంబర్ 2 సిమ వార్త సాయంత్రం.

శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు వరుస ఇళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు 47 తులాల బంగారు ఆభరణాలు, ఒక కిలో వెండి వస్తువులు, మొత్తం సుమారు రూ.84, లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ ఛాంబర్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ వెల్లడించారు.

నిందితుడి వివరాలు : అరెస్టయిన నిందితుడిని చిత్తూరు జిల్లా, చౌడేపల్లి, వైఎస్ఆర్ కాలనీకి చెందిన ఒంటిపులి శ్రీనివాసులుగా పోలీసులు గుర్తించారు.

నిందితుడి నేర విధానం : పోలీసుల దర్యాప్తులో నిందితుడు 2016 సంవత్సరం నుంచి ఇళ్ల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ప్రధానంగా ఇంట్లో ఎవరూ లేని, తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకునేవాడు. రాత్రి సమయంలో ఒంటరిగా దొంగతనాలకు పాల్పడేవాడు. పగటి సమయంలో ఆయా నివాస ప్రాంతాల్లో తిరుగుతూ, ఇంటి యజమానులు బయటకు వెళ్లిన ఇళ్లను గుర్తించేవాడు. ఇల్లు ఖాళీగా ఉందని నిర్ధారించుకున్న అనంతరం - మిగతా3లో

## నాటి 5 ఏళ్ల గుంతలను.. నేడు 2 ఏళ్ల లో పుడ్చేసాం..!!

.....గత ఐదేళ్లలో రోడ్లకు పడ్డ గుంతలు కూడా పూడ్చలేదు

....రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు

....కనగానపల్లి మండలంలో రూ.3.40కోట్లతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

....2 పంచాయతీల ప్రజలకు, విద్యార్థులు, రైతులకు ఉపయోగకరం

.....గుంతల రోడ్లకు మోక్షం కల్పిస్తున్నామన్న ఎమ్మెల్యే సునీత



# రూ.5 కే 20 లీటర్ల మినరల్ వాటర్..!!







**పెనుకొండ సెప్టెంబర్ 2 సీమ వార్త సాయంత్రం.** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం చిన్నపరెడ్డి పల్లి గ్రామంలో ఎన్టీఆర్ సృజల పథకం ద్వారా ఏర్పాటు చేసిన నూతన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను సీనియర్ టీడీపీ నాయకులు వెంకటేశ్వరరావు ప్రారంభించారు. మండల కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ టీడీపీ నాయకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీటిని తక్కువ ధరకే అందించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ సృజల పథకం ద్వారా ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేవలం రూ. 5కే 20 లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం వల్ల చిన్నపరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన తాగునీటిని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజలు ఈ ఆర్వో ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకుని రూ. 5కే 20 లీటర్ల స్వచ్ఛమైన నీటిని పొందాలని వెంకటేశ్వరరావు కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామాల్లో మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి



నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇల్లే... ఈ దొంగలకు టార్గెట్..!!

-మొదటిపేజీ తరువాయి

రాత్రి సమయంలో ఆ ఇంట్లోకి ప్రవేశించి చోరీ చేసేవాడు. పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించకుండా ఉండేందుకు గ్లౌజులు ధరించడం, వేలిముద్రలు వంటి భౌతిక ఆధారాలు మిగలకుండా జాగ్రత్తలు తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడేవాడు. అదేవిధంగా ఎవరినీ భాగస్వాములుగా చేసుకోకుండా ఒంటరిగానే నేరాలకు పాల్పడటం ద్వారా పోలీసులకు చిక్కకుండా తప్పించుకునే ప్రయత్నం చేసేవాడు.

20కి పైగా కేసుల్లో ప్రమేయం

పోలీసుల దర్యాప్తులో నిందితుడికి 20కి పైగా ఇళ్ల దొంగతనం కేసులతో సంబంధం ఉన్నట్లు గుర్తించారు. శ్రీ సత్యసాయి జిల్లా, తిరుపతి, చిత్తూరు, పాకాల, మదనపల్లె, పలమనేరు, పీలేరు తదితర ప్రాంతాల్లో నమోదైన కేసుల్లో అతని ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు గతంలో పీలేరు, బుక్కపట్నం, ధర్మవరం ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో నివసించినట్లు, ఆయా ప్రాంతాల్లో కూడా దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

గతంలో శ్రీకాళహస్తిలో నమోదైన దొంగతనం కేసులో అరెస్టై జైలుకు వెళ్లిన అనంతరం, పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు తరచూ నివాస ప్రాంతాలను మార్చుకుంటూ వివిధ ప్రాంతాల్లో ఉంటున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి వస్తువులను సంబంధిత కేసులతో అనుసంధానం చేయనున్నారు. అవసరమైన చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం, ఆయా వస్తువులను చట్టప్రకారం సంబంధిత బాధితులకు తిరిగి అప్పగించనున్నారు.

పోలీసు బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ

నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర



పోషించిన, ధర్మవరం పుట్టపర్తి డిఎస్పీలు , జగన్నాథ్ రాజు, సత్యనారాయణ పుట్టపర్తి రూరల్ సి సురేష్ సీకే పల్లి ఎస్ఐ సత్యనారాయణ, ఎస్ఓజీ బృందం, ప్రత్యేక పోలీస్ బృందం మరియు సీకే పల్లి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ అభినందించారు.

ఆస్తి సంబంధిత నేరాలను ఛేదించడంలో సాంకేతిక పరిజ్ఞానం సమర్థవంతమైన వినియోగం, వృత్తిపరమైన దర్యాప్తు, సమన్వయంతో కూడిన పోలీస్ చర్యలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. అలవాటుగా నేరాలకు పాల్పడే నిందితులను గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలలో ఐరన్ గ్రిల్ సిస్టం పాటు డోర్ లాక్ సిస్టం ని ఏర్పాటు చేసుకోవాలని, ఇందులో విలువైన వస్తువులు బ్యాంకుల లాకర్లలో ఉంచాలన్నారు. ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్ ను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు..

పోగొట్టుకున్న బంగారాన్ని తిరిగి వారికి చేరుతుండడంతో





బాధితులు, జిల్లా ఎస్పీ గారికి మరియు పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ గారితో పాటు, అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకిత సురాన , ఐపీఎస్ గారు,ధర్మవరం పుట్టపర్తి డిఎస్పీలు జగన్నాథ్ రాజు, సత్యనారాయణ, పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్ ,సికేపల్లి ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర

### ప్రజాసేవలో మరింత రాణించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆకాంక్ష



**పుట్టపర్తి, సెప్టెంబర్ 2 (సీమవార్త సాయంకాలం బ్యూరో) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సేవలందిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో టీడీపీ, జనసేన శ్రేణులు కలిసి రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, పేదలకు సహాయ కార్యక్రమాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను ఘనంగా జరపాలని సూచించారు. టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు సాగుతోందని, కూటమి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల విస్తృత దాడులు



**మడకశిర సెప్టెంబర్ 2 సీమ వార్త సాయంకాలం** మండల పరిధిలోని అగ్రంపల్లి కల్లుమర్రి సమీపంలో పోలీసుల దాడులు నిర్వహించారు. సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్నారన్న ఆరోపణలపై నలుగురు అరెస్ట్ చేసి

ఐదు బైకులు.. మూడు సెల్‌ఫోన్లు.. రూ. 75 వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ రాజకుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఉత్తమ తహసిల్దార్ కు సన్మానం చేస్తున్న వైకాపా నాయకులు



**అమరాపురం సెప్టెంబర్ 2 సీమ వార్త సాయంత్రం.** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు ఉత్తమ తహసిల్దార్ అవార్డు అందుకున్న బి హనుమంతును బుధవారం వైకాపా రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ప్రజా సమస్యలను ఎల్లవేళలా అందుబాటులో ఉండి తీర్చడం ద్వారా జిల్లా ఉన్నతాధికారులు ఉత్తమ రెవెన్యూ అధికారిగా అవార్డు అందజేయడం పట్ల నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నారాయణ, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు చిక్కన్న, మాజీ సర్పంచులు పేలుబండ ప్రసాద్, జితేంద్ర, ఈరన్న, నరసింహామూర్తి, తిప్పేస్వామి, ఆటో తిప్పయ్య, బూత్ ఇంచార్జ్ రామ్మూర్తి, ఐ టి వింగ్ గొల్లమారనపల్లి చిత్తన్న, బీడీ మూర్తి, కృష్ణారెడ్డి, నంజుండ, పేలుబండనాయకుడు మల్లికార్జున, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిప్పా నాయక్, పట్టణ వైకాపా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, మాజీ డీలర్ రంగనాథ్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్ ,అమరాపురం సిద్దేశ్వర, నిద్ర గట్ట మంజు, వైకాపా ఉపాధ్యాయ అధ్యక్షుడు రిటైర్డ్ టీచర్ కృష్ణమూర్తి, మాజీ డీలర్ మంజు,మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణప్ప, జెకే మూర్తి,దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ ఆ పేరే ఓ ప్రభంజనం..!!

-మొదటిపేజీ తరువాయి

ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు, వీర మహిళలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీన్‌పై ప్రసారమైన లైవ్ కార్యక్రమాన్ని చిలకం మధుసూదన్ రెడ్డి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో కలిసి వీక్షించారు. అదేవిధంగా జనసేన పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలకు అన్నదానం నిర్వహించారు.

## నాటి 5 ఏళ్ల గుంతలను.. నేడు 2 ఏళ్ల లో పుడ్చేసాం..!!





**కనగానపల్లి సెప్టెంబర్ 2 సీమ వార్త సాయంత్రం.** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లకు పడ్డ గుంతలు కూడా పూడ్చలేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. కనగానపల్లి మండల పరిధిలో ఆమె రూ. 3.40కోట్లతో నూతన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ధర్మవరం - కళ్యాణదుర్గం రోడ్డు నుంచి వయా యలక్కుంట్ల మీదుగా భద్రాపురం గ్రామం వరకు 8కిలోమీటర్ల మేర ఈ రోడ్డు నిర్మించనున్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ రోడ్డు యలక్కుంట్ల, నెమలివరం, బద్దలాపురం గ్రామాల ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు రైతులకు మండల కేంద్రంలోని కార్యాలయాలకు అనేక పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఇక గుంతల వలన ఇబ్బంది పడే పరిస్థితి ఉండదన్నారు. గతంలో ఇక్కడ ఉన్న తారు రోడ్డు గుంతలు పడి ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని.. గత ఐదేళ్ల వైసిపి పాలనలో కనీసం ప్యాచ్ వర్క్ కూడా చేయలేదన్నారు. దీంతో రోడ్డు మరింత దెబ్బతినిందన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సునీత చొరవ తీసుకుని ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు తీసుకొచ్చారు. కనగానపల్లి మండలంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణాల విషయంలో కనగానపల్లికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు...

## బోర్డుపై స్టాక్ వివరాలు స్పష్టంగా ఉండాలి..!!



-మొదటిపేజీ తరువాయి




ప్రభుత్వ సూచనల బోర్డులను దుకాణం వద్ద స్పష్టంగా ప్రదర్శించాలని డీలర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అనంతరం ఎం ఎల్ ఎస్ రైస్ గోడౌన్‌ను సందర్శించి నిల్వ ఉన్న బియ్యం వివరాలు, ఇన్వర్డ్-అవుట్‌వర్డ్ రిజిస్టర్లు, గోడౌన్ నిర్వహణను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ధాన్యం/బియ్యం నిల్వలు పాడవకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని, పంపిణీలో లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ లో నాణ్యత, సమయపాలన, పూర్తి పారదర్శకత ఉండాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలందరికీ సక్రమంగా చేరేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ధర్మవరం ఆర్డీఓ రామ్ భూపాల్ రెడ్డి,డిఎస్ఓ వంశీ కృష్ణ రెడ్డి,డిఎం రాజు,చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రీసర్వ్ కచ్చితత్వంతో ఉండాలి.

.....చెన్నేకొత్తపల్లి మండలంలో రీసర్వే పనులను పరిశీలిలన.

..... పాల్గొన్న....జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.



**చెన్నేకొత్తపల్లి,సెప్టెంబర్,02: సీమ వార్త సాయంత్రం.** శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ బుధవారం చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామంలో ఫేజ్--వి రీసర్వేలో భాగంగా జరుగుతున్న గ్రౌండ్ ట్రూతింగ్, ఈ కేవైసీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 156/3 వద్ద గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్, రైతులతో నేరుగా మాట్లాడారు. సర్వేకు ముందుగా సమాచారం ఇస్తున్నదీ లేనిదీ, ఈ - కేవైసీ రైతుల సమక్షంలోనే సక్రమంగా నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ విస్తీర్ణ వివరాలను పరిశీలించి, రీసర్వేకు ముందు-తర్వాత 16.40 ఎకరాల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ డిఎల్ఆర్ ప్రక్రియను నవంబర్ 15లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో న్యామద్దల గ్రామ వెక్టరైజేషన్ పనులను పరిశీలించిన ఆయన, ఫేజ్--×× మేడాపురం గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా సెప్టెంబర్ 17లోగా తగ్గించాలని సూచించారు. అలాగే ఫేజ్--4 కనుముక్కల గ్రామంలో జాయింట్ ఎల్పిఎమ్స్ ను 2% మేర తగ్గించేందుకు ఋా, ఎ=ాలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. రీసర్వే పనులన్నీ నిర్ణీత గడువులోగా, నాణ్యతతో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రామ్ భూపాల్ రెడ్డి,చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ సురేష్ కుమార్,డిఐఓఎస్ శ్రీనివాసులు, మండల సర్వేయర్ పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

బుధవారం
2 సెప్టెంబర్ 2026

# పుట్టపర్తిలో మారుమోగిన పవన్ నినాదం.

## జన సైనికుడు...తోట్ల గంగాధర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ





**పుట్టపర్తి సెప్టెంబర్ 2 సీమ వార్త సాయంత్రం.** పుట్టపర్తి నియోజకవర్గ కేంద్రంలో ని జనసేన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపుతూ భారీ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు తోట్ల గంగాధర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించగా, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన కూడలి గణేష్ సర్కిల్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా సాగింది. ద్విచక్ర వాహనాలకు జనసేన జెండాలు కట్టుకుని, పవన్ కళ్యాణ్ నినాదాలతో యువత హోరెత్తించారు. ఎక్కడ చూసినా గాజు గ్లాసు గుర్తులు, జై జనసేన నినాదాలతో పుట్టపర్తి మార్మోగిపోయింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు తోట్ల గంగాధర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగంగా ప్రజల్లోకి వెళ్తున్నాయని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన జనసేన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. జనసేనకు ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని, యువత పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ బైక్ ర్యాలీలో పుట్టపర్తి నియోజకవర్గ జనసేన నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు

# వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు



**అమరాపురం సెప్టెంబర్ 2 సీమ వార్త** మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద ఉన్న మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద17వ వర్ధంతి వేడుకలను వైకాపా రాష్ట్ర బీసీ విభాగ ఉపాధ్యక్షుడు, రాయలసీమ ఎత్తిపోతల పథకం ట్రాన్స్ ఫోర్స్ కోఆర్డినేటర్ హాలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం సత్యసాయి జిల్లా కోఆర్డినేటర్ హాలుకూరు కాంతరాజు మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైనట్లు ముఖ్యంగా ఈ ప్రాంత రైతులకోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణం చెరువులకు సాగునీరు అందించి రైతుల కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో వైకాపా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. .స్థానిక నాయకులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నారాయణ, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు చిక్కన్న, ఎంపీటీసీలు హనుమంతరాయ, నాగభూషణ, నారాయణ గౌడ్, కెంచప్ప, మాజీ సర్పంచులు పేలుబండ ప్రసాద్, జితేంద్ర, ఈరన్న, నరసింహమూర్తి, తిప్పేస్వామి, ఆటో తిప్పయ్య, బూత్ ఇంచార్జ్ రామ్మూర్తి, ఐ టి వింగ్ గొల్లమారనపల్లి చిత్తన్న, బీడీ మూర్తి, కృష్ణారెడ్డి, నంజుండ, పేలుబండనాయకుడు మల్లికార్జున, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిప్పా నాయక్, పట్టణ వైకాపా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, మాజీ డీలర్ రంగనాథ్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్ ,అమరాపురం సిద్దేశ్వర, నిద్ర గట్ట మంజు, వైకాపా ఉపాధ్యాయ అధ్యక్షుడు రిటైర్డ్ టీచర్ కృష్ణమూర్తి, మాజీ డీలర్ మంజు,మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణప్ప, జెకె మూర్తి,దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ పేరిట... పల్లెల్లో గంగమ్మకు పూజలు.

**కమ్మలవాండ్ల పల్లెలో పవన్ జన్మదిన వేడుకలు.**



**గోరంట్ల సెప్టెంబర్ 2 సీమ వార్త సాయంత్రం.** ఊరు వాడ అని తేడా లేకుండా మారుమూల పల్లెలో సైతం జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గోరంట్ల మండలంలోని కర్ణాటక సరిహద్దు గ్రామమైన కమ్మల వాండ్లపల్లి గ్రామ చెరువు కట్ట పై గల గంగమ్మ గుడిలో స్థానిక జనసేన పార్టీ నాయకులు రాజ్ కుమార్, నరేష్, చిన్న, సురేష్, గణేష్,మహేష్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పెట్టుకున్న పవన్ కళ్యాణ్ ప్రజల కోసం పది కాలాలు చల్లగా ఉండాలని గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి పలువురికి తీర్థప్రసాదాలు అందజేసి కేకం కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన లైన్మెన్ కు ఘనంగా సన్మానం



**మడకశిర సెప్టెంబర్ 2 సీమ వార్త సాయంకాలం** నియోజకవర్గ పరిధిలోని బిజీ హాల్లి సబ్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న లక్ష్మీకాంత పదవీ విరమణ చేయడంతో వారు బుధవారం ఘనంగా సన్మానించారు. బిజిహల్లి, ఎం రాయపురం పంచాయతీలో లైన్మెన్ గా పనిచేస్తూ రైతులకు అందుబాటులో ఉండటంతో వారు ఘనంగా సన్మానించడం జరిగింది. అర్ధరాత్రిలో ఫోన్ చేసిన కూడా లైన్మెన్ తమకు అనుకూలంగా ఉంటూ విద్యుత్ సరఫరా చేయడంలో కృతజ్ఞులు అయ్యారని ఈ సందర్భంగా వారు ఆయనకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ గ్రామంలో రైతులు ఫోన్ చేసినా కూడా వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించేవారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తి పదవి విరమణ చేయడం చాలా బాధాకరమని ప్రభుత్వము మరిన్ని రోజులు ఆయనను లైన్మెన్ గా కొనసాగిస్తే రైతులకు చాలా అనుకూలంగా ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ నిజాముద్దీన్, లైన్ ఇన్స్పెక్టర్లు వసంత్ కుమార్, హనుమంతరావు, రొల్ల లైన్మెన్ మూర్తి, రత్నగిరి లైన్మెన్ శివకుమార్, ఆపరేటర్ హరిప్రసాద్ నాయక్, లైన్మెన్ రాజన్న, భార్గవ రెడ్డి, బిజీ హల్లి లైన్మెన్ శివకుమార్, ఇమ్రాన్, రామయ్య గౌడ, బండి రమేష్, బండి రంగనాథ్, తదితర రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మానించడం జరిగింది.

## టిడిపి కార్యాలయంలో...
## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో కేక్ కటింగ్.

పాల్గొన్న స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్.



**గోరంట్ల సెప్టెంబర్ 2 సీమ వార్త సాయంత్రం.** ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో గుత్తా బాలకృష్ణచౌదరి టీడీపీమండల కన్వీనర్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్,టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లలచెరువు చంద్ర,గోరంట్ల టౌన్ 6 మ్యాన్ కమిటీ సభ్యులు,గిరిధర్ గౌడ్, కూరమాల జయరాం, షేక్ అజముతుల్లా,మార్కెద్ యార్డ్ డైరెక్టర్ అమర,ఉమశంకర్, పసుపులేటి శ్రీనివాసులు, కుమార్, భరత్ కుమార్,సోమశేఖర్, గంగాధర్,కృష్ణమూర్తి, రవి, గంగిరెడ్డి, పాల్గొన్నారు.

## పవన్ నామస్మరణతో... దద్దరిల్లిన గోరంట్ల పట్టణం.

....పవన్ బర్త్ డే సందర్భంగా గోరంట్ల లో భారీ ర్యాలీ.

పాల్గొన్న....మండల కన్వీనర్ సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా నేతలు వెంకటేష్, అనిల్ యాదవ్.





**గోరంట్ల సెప్టెంబర్ 2 సీమ వార్త సాయంత్రం.** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సినీ హీరో పవన్ కళ్యాణ్ జన్మదిన పుష్కరించుకుని గోరంట్ల పట్టణంలో మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.గోరంట్ల పట్టణ చివర నుంచి గుమ్మయ్య గారిపల్లి వరకు పట్టణ విధుల్లో డీజే సౌండ్ పాటలతో భారీ ర్యాలీ నిర్వహించారు. డీజే వాహనం ముందు పవన్ కళ్యాణ్ జనసేన పాటలకు పార్టీ శ్రేణులు కేరింతల కొడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి జై జనసేన అంటూ నినాదాలతో మార్మోగించారు. అనంతరం పెనుగొండ నియోజకవర్గం లో నిర్వహిస్తున్న భారీ ద్విచక్ర వాహన ర్యాలీకి గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి నుంచి మండల జనసైనికులు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలతో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల జనసేన అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు వెంకటేష్, పాగుతోట వెంకటేష్, అనిల్ యాదవ్, కావేరి, శ్రీరాములు, రాఘవ, చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు, గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## డబుల్ ఇంజన్ సర్కార్....
## పాలనను ప్రజల్లో కి తీసుకెళ్దాం.

గోరంట్లలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం.



**గోరంట్ల సెప్టెంబర్ 2 సిమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండల బిజెపి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జ్ కునిగిరి నీలకంఠ సూచన మేరకు మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌడ్ మరియు సురేంద్ర పాల్గొని భారతీయ జనతా పార్టీ రానున్న స్థానిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భజన్ శ్రీ శంకర, సొసైటీ డైరెక్టర్ గంగాధర్, నాగరాజ్ యాదవ్, వెంకటాచలం, హరీష్, లక్ష్మీనరసు, నగేష్, అశోక్, బాలకృష్ణ గౌడ్, గుంటుపల్లి చంద్ర, కొత్తిమీర వెంకటేష్, జయరాం నాయక్, మార్కెట్ డైరెక్టర్ రామంజమ్మ, లక్ష్మీదేవి, మహిళా మండల అధ్యక్షురాలు పార్వతి బాయ్, శాంతమ్మ, లక్ష్మారెడ్డి, షబ్బీర్,తదితరులు పాల్గొన్నారు

## పవన్‌కు ప్రజల ఆశీర్వాదం....వెన్నంటే ఉంటుంది.

పుట్టపర్తిలో ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వేడుకలు.





**పుట్టపర్తి సెప్టెంబర్ 2 సిమ వార్త సాయంత్రం.** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రజల ఆశీర్వాదం వెన్నంటే ఉంటుందని పుట్టపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని బుధవారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర ఆధ్వర్యంలో సాయి ఆరామం ఫంక్షన్ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన భారీ కేకును కట్ చేసి పలువురికి పంచి పెడుతూ పవన్ కళ్యాణ్ ప్రజల కోసం పది కాలాలపాటు చల్లగా ఉండాలంటూ ప్రార్థనలు చేశారు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ పత్తి చంద్ర శేఖర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ పట్టణ అధ్యక్షుడు బొగ్గరం సీనా బుక్క పట్నం మండలం అధ్యక్షుడు జయరాం పుట్టపర్తి మండల అధ్యక్షు డు పెద్దన్న ఓడీసీ మండల అధ్యక్షుడు మేకల ఈశ్వర్ నల్లమాడ మండల్ అధ్యక్షుడు మహేష్ అమడగూరు సింగల్ విండో చైర్మన్ నరేష్ ఐటీ శాఖ అధ్యక్షుడు విష్ణువర్ధన్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోవర్ధన్ మరియు ముఖ్య నాయకులు గంగాధర్,గూడ సోము, యువ నాయకులు తోట అనిల్, కొండబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881